క్లుప్తంగా

బీరువా బహూకరణ



టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అబ్బెంగుల శ్రీకాంత్ బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సాంబయ్య, ఎంపీటీసీ పోతనవేని ఐలయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జగదీశ్ సేవలు మరువలేనివి



ములుగు రూరల్: బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు, జెడ్పీచైర్మన్ కుసుమ జగదీశ్ ఆత్మకు శాంతి చేకూరాలని వివిధ పార్టీల నాయకులు కోరారు. ఈ మేరకు మండలంలోని మల్లంపల్లి చౌరస్తా నుంచి నర్సంపేట క్రాస్ వరకు పార్టీలకు అతీతంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జెడ్పీచైర్మన్‌గా జగదీశ్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ద్రోణాచారి, మాచర్ల ప్రభాకర్, శ్యాంరావు, రాజు యాదవ్, రణదీర్, మాజీ సర్పంచ్ రవి, పాషా, హరినాథ్, గోపి, నరేందర్, రాంరెడ్డి, లక్ష్మణ్, రత్నాకర్‌రెడ్డి, చోటెమియా, సంతోష్, మనోహర్ స్వామి పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తకు అండగా ఉంటాం..

ఏటూరునాగారం: రొయ్యూర్ పీహెచ్‌సీ పరిధిలో ఆశ వర్కర్‌గా పనిచేసే స్వప్న ఇటీవల మృతిచెందగా డీఎంహెచ్‌ఓ అప్పయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా కంతనపల్లి పల్లె దావఖాన వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ వరప్రసాద్ తండ్రి ఇటీవల మరణించగా అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట డాక్టర్ నిఖిల్, ఫార్మాసిస్ట్ కిరణ్ ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

ఏటూరునాగారం: ఎయిడ్స్ బారిన పడకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, ల్యాబ్ టెక్నీషన్ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో ప్రజలకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో గురువారం సంపూర్ణ సురక్ష, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 50 మందికి రక్త పరీక్షలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వారి అనారోగ్య పరిస్థితిపై అనుమానాలుంటే వెంటనే సామాజిక ఆస్పత్రిలో రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ కిషన్, రాము, సీహెచ్‌ఓ శారద, ఆశ కార్యకర్త నాగమణి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



చిట్యాల: విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని శాంతినగర్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని చంద్రయ్యకు చెందిన దుక్కిటెద్దు శాంతినగర్ శివారులో మేత కోసం వెళ్లగా పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి షాక్‌గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధిత రైతు వేడుకున్నాడు.

దూడ మృతి



భూపాలపల్లి రూరల్: విద్యుదాఘాతంతో దూడ మృతి చెందిన సంఘటన భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి(ఎస్ఎం) గ్రామంలో గురువారం చోటు చేసుకోంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముత్యాల వెంకటేష్‌కు చెందిన లేగదూడ రోజువారిగా గ్రామ శివారులో మేతకు వెళ్లింది. మేత మేస్తుండగా విద్యుత్ వైరు తెగి దూడపై పడటంతో షాక్‌గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దూడ విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు వెంకటేష్ వేడుకుంటున్నాడు. పశు వైద్యాధికారి తిరుపతి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.



మహాముత్తారం: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



టేకుమట్ల మండలంలోని వెలిశాలలో..



కాళేశ్వరం: సిబ్బందిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



రేగొండలోని గూడపల్లిలో జెండా ఆవిష్కరిస్తూ..

ఘనంగా 'పల్లె ప్రగతి' సంబురాలు

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లె ప్రగతి సంబురాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రధాన కూడళ్లల్లో ర్యాలీలు చేపట్టారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి, గ్రామ సభలు నిర్వహించారు. ఉత్తమ పంచాయతీ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి సన్మానించారు. పలు చోట్ల మహిళలు బతుకమ్మ ఆటలు, కోలాటాలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాటారం, అంకుషాపూర్ గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



కాటారం: మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి



మహాముత్తారం: రెడ్డిపల్లిలో..



చిట్యాల: నైన్‌పాకలో..



తాడిచర్లలో కోలాటం ఆడుతున్న మహిళలు



మల్హర్: దుబ్బపేటలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్



మహాముత్తారంలో..



రేగొండలో..



చిట్యాల: జీపీ సిబ్బందికి ప్రశంస పత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ సాగర్



కాళేశ్వరం: నృత్యం చేస్తున్న ప్రజాప్రతినిధులు



మహదేవపూర్‌లో..



చిట్యాల: నవాబుపేటలో ప్రశంస పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ సాయిసుధ

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



బోర్లగూడెంలో పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్



తాడిచర్లలో..

మహాముత్తారం: మండల కేంద్రంతో పాటు బోర్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను గురువారం ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంట వనజ, ఉపాధ్యాయులు రాంసింగ్, గోపి, వెంకటేశ్వర్లు, రమేష్, మానిక, పల్లవి తదితరులున్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోని చదువులో రాణించాలని కోరారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



నైన్‌పాకలో రక్తదానం చేస్తున్న గ్రామస్తులు

చిట్యాల: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎంపీడీఓ రామయ్య అన్నారు. గురువారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ ఆదేశాలతో, డీపీఓ ఆశాలత ప్రత్యేక చొరవతో నైన్‌పాక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన 'గవర్నమెంట్ బ్లెడ్ సెంటర్'కు గ్రామంలోని 22 మంది యువకులు, అధికారులు రక్తదానం చేశారు. అనంతరం సర్పంచ్ తోట్ల లక్ష్మీఐలయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ హాజరై మాట్లాడారు. రక్తదానం చేయడం ఎంతో గొప్పదని, ఒక ప్రాణాన్ని నిలబెట్టడమే అని అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లెప్రగతి దినోత్సవంలో గ్రామస్తులు పాల్గొని రక్తదానం చేయడం ఎంతో సతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మానిక, ఎంపీఓ రామకృష్ణ, పీఆర్ఏఈ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్, వైద్య సిబ్బంది, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ

ములుగు రూరల్: వానాకాలం సీజన్ ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయించొద్దని మండల వ్యవసాయశాఖ అధికారి సంతోష్ అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఆగ్రోస్ కార్పొరేషన్, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఆగ్రోస్ రైతు సేవాకేంద్రాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను సక్రమంగా రాయాలని అన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ ఆగ్రోస్ అధికారి శ్రీధర్ మాట్లాడారు. ప్రతీ మండలానికి రెండు నుంచి మూడు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు కావాల్సిన రైతులు ఆగ్రోస్ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ సూపర్‌వైజర్ తరుణ్, ఏఈఓ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పెంచాలి

ఎస్ఎస్ తాడ్వాయి: బీసీ చేతివృత్తిదారులకు ప్రభుత్వం అందించే లక్ష రూపాయల రుణాలకు దరఖాస్తుల గడువు పెంచాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తులు చేసుకునేందుకు చివరి గడువుగా నిర్ణయించడం సరైంది కాదని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తుల చేసుకునేందుకు కావాల్సిన సర్టిఫికెట్ల కోసం మీ సేవా, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని అన్నారు. వెబ్‌సైట్ సమస్యతో సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని, కేవలం 5 రోజులు గడువు ఉండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి దరఖాస్తులు చేసుకోవడంతో సర్వర్‌డౌన్ అవుతుందని, తహసీల్దార్ కార్యాలయంలో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గడువును పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, లచ్చుపటేల్, రాజేందర్ ఉన్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి



ఎండ తీవ్రతతో భక్తులు లేకుండా నిర్మానుష్యంగా గోదావరి



నిర్మానుష్యంగా ఉన్న రోడ్డు

- హీటెక్కిన గోదావరి బెల్ట్
- 43–44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- జూన్ మాసం నగం దాటినా జాడలేని వర్షాలు

కాళేశ్వరం: గోదావరి తీర ప్రాంతం తీవ్రమైన ఎండలతో హీటెక్కుతుంది. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మే నెలలో నమోదైన ఉష్ణోగ్రతల కంటే జూన్ మాసంలోనే అధికంగా ఎండలు దంచి కొడుతున్నాయి. జూన్ మాసం సగానికి వచ్చిన ఉష్ణోగ్రతలు పెరిగి ఉక్కపోతతో ప్రజలను మాడ్చేస్తుంది. దీంతో ఉదయం 9గంటలకే ఇళ్లకు చేరి సాయంత్రం 6గంటల తరువాతనే బయటికి వస్తున్నారు. ఏదైన ముఖ్యమైన పనులు ఉంటే తప్ప బయటికి రావడానికి సాహసించడం లేదు. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. ఎండ తీవ్రత తట్టుకునేందుకు చల్లని ప్రదేశాల్లోనే సేదతీరుతున్నారు. ఏసీలు, కూలర్ల వద్దనే ఉదయం నుంచి రాత్రి వరకు గడుపుతున్నారు. కాళేశ్వరాలయానికి వచ్చే భక్తుల సంఖ్య తగ్గుముఖం పట్టింది. నిత్యం వేలల్లో వచ్చే భక్తులు వందల సంఖ్యకు చేరింది.

జాడలేని వర్షాలు..

జూన్‌మాసంలో 8న మృగశిర కార్తెతో వర్షాలు ఆరంభం కావల్సి ఉంది. కాగా ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడలేదు. దీంతో వ్యవసాయ పనులు కూడా మొదలు కాలేదు. వర్షాల కోసం రైతులు దుక్కులు దున్ని పత్తి విత్తనాలు విత్తేందుకు ఎదురు చూస్తున్నారు. ఎండ తీవ్రతతో గోదావరి తీర ప్రాంత రైతులు పంట చేనులవైపు వెళ్లడానికి కూడా చూడడం లేదు. గతేడాది ఇప్పటికే రెండు మూడు మోస్తారు వర్షాలతో చల్లని వాతావరణం ఏర్పడింది. ప్రస్తుతం వేడిని తట్టుకోలేక ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు జ్వరాలు, వాంతులు, విరోచనాలు ప్రబలుతున్నాయి. ఈనెల 20 వరకు రాష్ట్రానికి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంటుండగా, మరో వైపు తుపాన్ ప్రభావంతో వర్షాలు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని కూడా కొంత మంది శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.



ఎండ వేడికి భక్తులు లేక ఖాళీగా ఉన్న ఆలయ ప్రాంగణం

ఉష్ణోగ్రతల వివరాలు (డిగ్రీలు సెల్సియస్‌లో)

జూన్ 9న	43.3
10	43.2
11	43.6
12	44.3
13	44
14	43.6
15	44

వ్యాపారం సాగడం లేదు



నేను కాళేశ్వరంలో బోళ్ల వ్యాపారం చేస్తుంటాను. మునుపెన్నడూ లేని విధంగా జూన్‌లో ఎండలు పెరిగినయ్. ఎండలు దంచి కొడుతుండడంతో ఉదయం 5.30గంటలకు ఊళ్లల్లో తిరిగి 10గంటలకే తిరిగి వస్తున్న. వ్యాపారం రెండు నెలలుగా సరిగ్గా నడువడం లేదు. గోదావరి ఏరియాలో వేడి, ఉక్కపోతలు ఎక్కువ. అందుకే నీడపట్టున ఉంటున్నాం. వర్షాలు పడితే జనాలు రోడ్లపై కనిపిస్తరు. వ్యాపారం మంచిగా సాగుతుంది.

- వెంకటేష్, బోళ్ల వ్యాపారి, కాళేశ్వరం

తప్పిన ప్రమాదం

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని జగ్గయ్యపేటలో ధాన్యం లోడుతో వెళ్తున్న లారీకి విద్యుత్ తీగలు తగిలిన సంఘటనలో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రేగొండ వైపు వస్తున్న లారీకి జగ్గయ్యపేటలో విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రెండు విద్యుత్ స్తంభాలు విరగడంతో పాటు, విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ముత్యం అనే రైతు ఇంట్లోని సుమారు రెండు క్వింటాళ్ల పత్తి, గ్రామంలోని స్ట్రీట్‌లైట్లు దగ్ధమైనట్లు తెలిపారు. సంఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని, ఈ సంఘటనలో సుమారుగా రూ.2లక్షల మేర నష్టం వాటిల్లినట్లు సర్పంచ్ పాతపెల్లి సంతోష్ తెలిపారు.



తెగిపడ్డ విద్యుత్ వైర్లు



దగ్ధమైన పత్తి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



వెంకటాపురం(ఎం): మండలంలోని బూర్గుపేట గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు దుగ్యాల రత్నాకర్ రావు, మాజీ సర్పంచ్ మేకల రాజమౌళి, వార్డు సభ్యులు కృష్ణలీల, అఖిల్, శ్రీను, రాజయ్య, శంకర్, రమేష్‌లతో పాటు గ్రామానికి చెందిన సుమారు 80 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, బండి శ్రీనివాస్, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.